# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

20 మే 2024

సంపుటి : 01

సంచిక : 351

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## భారత భూభాగంలోకి ప్రవేశించిన రుతుపవనాలు

తరంగాలు-హైదరాబాద్

నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ కీలక సమాచారం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు ఆదివారం దక్షిణ బంగాళాఖాతం మీదుగా అండమాన్ నికోబార్ దీవులను తాకాయని హైదరాబాద్ ఐంఎండీ తెలిపింది. రుతుపవనాలు మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతాల్లోనూ సమయానుకూలంగా పురోగమించాయని వాతావరణ శాఖ తెలిపింది. గతేడాది నైరుతి రుతుపవనాలు మే 19న భారత భూభాగాన్ని తాకాయి. రుతుపవనాల -మిగతా 2 లో



# కేబినేట్ భేటీకి ఈసీ గ్రీన్ సిగ్నల్

- నేడు భేటీ..అయితే షరతులు వర్తిస్తాయి
- విభజన సమస్యలు, రుణమాఫీపై చర్చించకూడదు
- ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులెవ్వరూ రాకూడదు నిబంధనలు విధించిన ఎన్నికల సంఘం
- సర్కార్‌పై బీఆర్ఎస్, బీజేపీ విమర్శలు
- విపక్షాలపై కాంగ్రెస్ ఎదురుదాడి

తరంగాలు-హైదరాబాద్

రెండు రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన మంత్రివర్గ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు అనుమతించింది. అయితే షరతులు వర్తిస్తాయని పేర్కొంది. ఈసీ ఆమోదం తెలపడంతో మంత్రివర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం సర్క్యులర్ జారీ చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మంత్రివర్గ సమావేశంలో అత్యవసర అంశాలు మాత్రమే చర్చించాలని ఈసీ కండీషన్ పెట్టింది. తక్షణం అమలు చేయాల్సిన -మిగతా 2 లో



## ఆప్‌ను ఖతం చేయటానికి ప్రధాని మోడీ వ్యూహం

- బీజేపీ కార్యాలయానికి ఆప్ భారీ ప్రదర్శన
- అడ్డుకున్న పోలీసులు..144 సెక్షన్ విధింపు
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

తరంగాలు--న్యూఢిల్లీ బ్యూరో

ఆప్‌ను అంతమొందించేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదని ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఆప్ నేతలను అరెస్ట్ చేసి జైలు పాలు చేసేందుకు ప్రధాని మోడీ, బీజేపీ ఆపరేషన్ ఝాడు (చీపురు) చేపట్టాయని ఆరోపించారు. స్వాతి మలివాల్‌పై దాడి కేసులో, కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు ఢిల్లీలో బీజేపీ ప్రధాన కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. అయితే దీనిని ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ బీజేపీకి దీటుగా ఆప్ ఎదగకుండా నిరోధించేందుకు బీజేపీ, ప్రధాని మోడీ కుట్రపూరితంగా ఆపరేషన్ ఝాడును తెరపైకి తీసుకొచ్చాయని అన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఆప్ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అరెస్ట్‌లతో పాటు, ఆప్ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేస్తారని విమర్శించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఆప్ బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని ఈడీ -మిగతా 2 లో




## రాహుల్, అఖిలేష్ సభకు పోటెత్తిన జనం

- ఇండియా బ్లాక్‌కు ఆదరణ
- తొక్కిసలాట భయంతో ప్రసంగించకుండానే వెనుతిరిగిన నేతలు
- బీజేపీ వర్గాల్లో ఆందోళన

తరంగాలు-లక్నో:

కాంగ్రెస్ నాయుకులు రాహుల్‌గాంధీ, ఎస్పీ అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ సంయుక్తంగా పాల్గొంటున్న బహిరంగ సభకు జనం పోటెత్తారు. భద్రతా సిబ్బంది ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు విరుచుకుంటూ నాయకులను చూసేందుకు అభిమానంతో ఎగబడ్డారు. భారీగా హాజరైన జనాన్ని చూసిన నాయకులిద్దరూ ముందుగా సంతోషించినా.. తొక్కిసలాట జరుగుతుందనే భయంతో సభలో ఎక్కువ సేపు ఉండకుండా, ప్రసంగించకుండానే వెనుతిరిగారు. రాహుల్ మాత్రం ఇరు పార్టీల శ్రేణులతో కలిసి సెల్ఫీ దిగారు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ప్రయగ్‌రాజ్ జిల్లాలో ఫుల్పార్ పట్టణంలో జరిగింది. రాహుల్, అఖిలేశ్ వేదిక వద్దకు చేరుకోగానే కాంగ్రెస్, ఎస్పీ మద్దతుదారులు తమ నాయకులను చూడ్డానికి -మిగతా 2 లో




## పతంజలికి మరో దెబ్బ

- నాణ్యతా పరీక్షలో సోన్‌పాపిడి విఫలం
- కంపెనీ అధికారి సహా ముగ్గురికి జరిమానాతో పాటు శిక్ష

న్యూఢిల్లీ: పతంజలికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సోన్‌పాపిడి నాణ్యతా పరీక్షలో విఫలమవ్వడంతో ఆ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సహా ముగ్గురు వ్యక్తులకు పిథోర్‌గడ్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జరిమానాతో పాటు ఆరు నెలల జైలు -మిగతా 2 లో

# ఎదురు దాడితో తప్పించుకునే ప్రయత్నం



- కీలక అంశాలపై ప్రశ్నలే లేవు
- అబద్ధం చెప్పినా 'ఐతే ఓకే'
- అసత్యాలు, ప్రత్యారోపణలతో సరి
- ఇదీ మోడీ ఇంటర్వ్యూల తీరు

తరంగాలు-న్యూఢిల్లీ :

ప్రధాని నరేంద్ర మోడీ మార్చి 31 నుండి ఈ నెల 14 వరకూ వివిధ పత్రికలు, న్యూస్ ఛానల్స్‌కు 41 ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూల్లో ఆయనకు ఎదురైన క్లిష్టతరమైన ప్రశ్నలు చాలా తక్కువ. న్యూస్ 18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయనకు ఓ క్లిష్టమైన ప్రశ్న ఎదురైంది. రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో జరిగిన ర్యాలీలో ముస్లిములకు వ్యతిరేకంగా మోడీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ప్రశ్న అది. 'అధిక సంతానం' -మిగతా 2 లో




## నేడు ఐదో దశ పోలింగ్

- -8.95 కోట్ల మంది ఓటర్లు
- - 8 రాష్ట్రాల్లో 49 లోక్‌సభ స్థానాలు
- -ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్

న్యూఢిల్లీ బ్యూరో : ఐదో దశ పోలింగ్‌కు సర్వసిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ జరగనుంది. ఒడిశాలో 35 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరగనుంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 8.35 కోట్ల ఓటర్లు -మిగతా 2 లో

జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# భారత భూభాగంలోకి ప్రవేశించిన రుతుపవనాలు




(మొదటి తరువాయి)

పురోగతి, ప్రారంభాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి ఐఎండీ కొన్ని ప్రమాణాలను అనుసరిస్తుంది. ఐఎండీ ప్రకారం.. దిగువ ట్రోపోస్పిరిక్ స్థాయిలో (3 కిలోమీటర్ల వరకు) కొలిచే పశ్చిమ గాలుల బలం దాదాపు 20 నాట్స్‌కి పెరిగింది. ఈ ప్రాంతంలో సగటు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు నైరుతి గాలులు వీచాయి. మేఘాలు సైతం పెరిగాయి. ఈ ప్రాంతంలో అవుట్‌గోయింగ్ లాంగ్‌వేవ్ రేడియేషన్ చదరపు మీటరుకు 200 వాట్ల కంటే తక్కువగా ఉన్నది. గత 24 గంటల్లో నికోబార్ దీవుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆయా పరిస్థితులను పరిశీలిస్తే నైరుతి రుతుపవనాలు మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు, దక్షిణ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు నికోబార్ దీవులు అండ్ దక్షిణ అండమాన్‌లోకి ప్రవేశించాయని ఐఎండీ తెలిపింది. రుతుపవనాలు ఈ నెల 31న కేరళను తాకుతాయని అంచనా వేసింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని వివరించింది. రుతుపవనాల సీజన్‌లో భారత్‌లో సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. మే 22 వరకు అండమాన్ అండ్ నికోబార్ దీవులకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.ం

# పతంజలికి మరో దెబ్బ

(మొదటి తరువాయి)

శిక్ష విధించింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2019లో ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్‌లోని బెరినాగ్ మెయిన్ మార్కెట్‌లోని లిలాధర్ పథక్ దుకాణంలో పతంజలి నవరత్న ఇలాచీ సోన్ పాపిడి నాణ్యత గురించి ఆహార భద్రత ఇన్‌స్పెక్టర్‌కు సందేహం ఏర్పడటంతో స్వీట్ నమూనాలను సేకరించి రుద్రపూర్ టెస్టింగ్ లాబొరేటరీకి పరీక్షల కోసం పంపారు. నాణ్యతాలోపం ఉండటంతో రామ్‌నగర్‌లోని కనాహ జీ, హరిద్వార్‌లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌లకు నోటీసులు జారీ చేశారు. 2020 డిసెంబర్‌లో రుద్రపూర్‌లోని టెస్టింగ్ లాబొరేటరీ ఈ స్వీట్ నాణ్యత తక్కువగా ఉండటంపై రాష్ట్ర ఆహార భద్రతా విభాగానికి నోటీసు పంపింది. ఈ ఘటన తర్వాత వ్యాపారవేత్త లిలాధర్ పథక్, పంపిణీదారు అజరు జోషి, పతాంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్‌లపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ ముగ్గురికి రూ.5వేలు, రూ. పది వేలు, రూ. 25 వేలు చొప్పున జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దీనితో పాటు గత నెలలో ఆ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీ సస్పెండ్ చేసిన 14 ఉత్పత్తు ల అమ్మకాలు ఆగిపోయాయా అని కూడా సుప్రీంకోర్టు పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్‌ను ప్రశ్నించింది. పతంజలి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది బల్బీర్ సింగ్ ఈ ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు తెలిపారు.

# నేడు ఐదో దశ పోలింగ్

(మొదటి తరువాయి)

తమ ఓటు హక్కును ఉపయోగించుకోనున్నారు. 94,732 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 49 లోక్‌సభ స్థానాల్లో 39 జనరల్, 3 ఎస్‌టి, 7 ఎస్‌సి స్థానాలున్నాయి. ఒడిశాలోని 35 అసెంబ్లీ స్థానాల్లో 21 జనరల్, 8 ఎస్‌టి, 6 ఎస్‌సి స్థానాలున్నాయి. 10 రాష్ట్రాల్లో 1,717 అభ్యర్థులు లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా 8.95 కోట్ల మంది ఓటర్లుండగా, 4.69 కోట్ల మంది పురుషులు, 4.26 కోట్ల మహిళలు, 5,409 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. 7.81 లక్షల మంది 85 ఏళ్లు పైబడిన వారు, 24,792 మంది వందేళ్ల పైబడిన వారున్నారు. 7.03 లక్షల మంది వికలాంగ ఓటర్లున్నారు. 94,732 పోలింగ్ కేంద్రాలు వుండగా, వాటిలో 9.47 లక్షల పోలింగ్ అధికారులు బాధ్యతలు నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా 153 మంది పరిశీలకులున్నారు. 2 వేల మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2,105 మంది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 881 వీడియో సర్వేలెన్స్ టీమ్స్, 502 వీడియో వ్యూవింగ్ టీమ్స్ ఎన్నికల పనుల్లో ఉన్నాయి.

# రాహుల్, అఖిలేష్ సభకు పోటెత్తిన జనం

(మొదటి తరువాయి)

ఎగబడ్డారు. నిర్వహకులు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా జనం వెనక్కితగ్గలేదు. దీంతో రాహుల్, అఖిలేశ్ కొద్దిసమయం ఒకరితో ఒకరు చర్చించుకుని వేదిక నుంచి వెళ్లిపోయారు. నాయకులు ఇద్దరినీ భద్రతా సిబ్బంది వలయంగా ఏర్పడి సభ నుంచి బయటకు పంపించారు. ఫుల్పూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటి చేస్తున్న ఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్‌కు మద్దతుగా ఈ సభ జరగాల్సి ఉంది. కాగా, రాహుల్–అఖిలేశ్ యాదవ్ సభకు వచ్చిన భారీ జనాన్ని చూసి బీజేపీలో ఆందోళన మొదలైందని కాంగ్రెస్, ఎస్పీ నాయకులు వ్యాఖ్యానించారు. ఇండియా వేదికకు ప్రజల్లో ఉన్న ఆదరణకు ఇది నిదర్శనమని అన్నారు

# కేబినెట్ భేటీకి ఈసీ గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

వాటి మీద మాత్రమే సమావేశం నిర్వహించాలని స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు రైతు రుణమాఫీ, ఉమ్మడి రాజధాని హైదరాబాద్ తదితర విభజన సమస్యలపై ఈ భేటీలో చర్చించకూడదని ఈసీ తేల్చి చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులెవ్వరూ మంత్రివర్గ సమావేశంలో పాల్గొనకూడదని షరతు విధించింది. రాష్ట్రంలో మే 13న లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత క్యాబినెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను అనుమతి కోరింది. ఈ అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఆయన విన్నవించారు. ఈసీ నుంచి అనుమతి వస్తుందనే నమ్మకంతో శనివారం సమావేశానికి ఏర్పాట్లు చేశారు. చివరి వరకు అనుమతి రాకపోవడంతో అది రద్దయింది. ఈ క్రమంలో సీఎం మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎట్టకేలకు ఈసీ పలు కండీషన్లతో అనుమతించింది. ప్రకృతి వైపరీత్యాలు మొదలగు అత్యవసర అంశాలపై మాత్రమే చర్చించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో కీలక అంశాలేవి అజెండాలో లేకుండానే మంత్రివర్గ సమావేశం సోమవారం సాదాసీదాగా జరగనుంది.

రాజకీయ రంగు పులుముకున్న క్యాబినెట్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు రాజకీయ రంగు పులుముకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ప్రభుత్వం సుప్తచేతనావస్థలో ఉంది. ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో రెండు నెలలుగా విధానపరంగా



ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. ఫలితంగా అనేక సమస్యలు పేరుకుపోయాయి. సంక్షేమ పథకాలు ఆగిపోయాయనీ, క్షేత్ర స్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పలుమార్లు సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళికతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు సీఎంను కలిసి విన్నవించారు. కోడ్ పేరు చెప్పి కాంగ్రెస్ సర్కార్ సమస్యల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వారు ఆరోపించారు. అయితే విపక్షాల విమర్శలను కాంగ్రెస్ తిప్పికొట్టింది. ఎన్నికల కోడ్ ఉందని తెలిసి కూడా బీఆర్ఎస్, బీజేపీలు పదే పదే రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల గురించి రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాజకీయాలు మాని అభివృద్ధిలో కలిసి రావాలని హితవు పలికింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య దుమారం లేపిన క్యాబినెట్ మీటింగ్ ఎట్టకేలకు షరతులతో ఈసీ అనుమతివ్వడంతో సోమవారం జరగనుంది. ఈ సమాశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఎదురు దాడితో తప్పించుకునే ప్రయత్నం

(మొదటి తరువాయి)

అనే మాట తాను కేవలం ముస్లిములను ఉద్దేశించి మాత్రమే చెప్పలేదని ప్రధాని బదులిచ్చారు. 'అన్ని పేద కుటుంబాలలోనూ సంతానం ఎక్కువగానే ఉంటుంది. వారు తమ పిల్లలను విద్యావంతులను చేయలేరు. పేదరికం ఎక్కడ ఉంటుందో అధిక సంతానం అక్కడ కన్పిస్తుంది' అని సెలవిచ్చారు. తాను హిందువులు లేక ముస్లింలు అని చెప్పలేదని బుకాయించారు. చొరబాటుదారులంటే ఎవరని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అడిగే సాహసం చేయలేదు. మోడీ చెప్పనూ లేదు.

**ఈ అంశాలపై ప్రశ్నలేవి?**

పాత్రికేయులతో ముచ్చటించేటప్పుడు మోడీ ఎక్కువగా తన 'మూడో పదవీకాలం' గురించే కాకుండా 2047 నాటికి భారత్ విజన్‌పై కూడా మాట్లాడారు. పది సంవత్సరాల పాలనలో మీ ట్రాక్ రికార్డు ఏమిటని ఒక్క పాత్రికేయుడు కూడా ప్రశ్నించలేదు. ప్రధాని 41 ఇంటర్వ్యూలు ఇచ్చినప్పటికీ కోవిడ్‌ను ఎదుర్కోవడంలో మోడీ అసమర్థ నిర్వాకాన్ని గురించి అడిగిన వారు లేరు. దేశంలో ముస్లిములపై జరుగుతున్న హింసను కూడా వారు ప్రస్తావించలేదు. 'అస్సాం ట్రిబ్యూన్' పత్రిక ఇంటర్వ్యూలో మాత్రం మణిపూర్ హింసపై ప్రశ్నించారు.

**స్థానిక సమస్యల పైనా అంతే**

తంతి టీవీ, ఎఎన్ఐ, రాజస్థాన్ పత్రిక, దివ్య భాస్కర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్నికల బాండ్ల వివాదంపై మోడీని ప్రశ్నించారు. ఇక జెడిఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచాల వీడియో వెలుగులోకి వచ్చిన తర్వాత మోడీ 29 ఇంటర్వ్యూలు ఇచ్చారు. ప్రజ్వల్ వ్యవహారంపై కేవలం మూడు ఇంటర్వ్యూల్లో మాత్రమే (టైమ్స్ నౌ ఛానల్, హిందీ పత్రిక హిందుస్థాన్, ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్) ప్రశ్నించారు. ప్రాంతీయ మీడియా సంస్థలు తమ రాష్ట్రాలకు సంబంధించిన అంశాలను లేవనెత్తడంలో విఫలమయ్యాయి. ఉత్తరాఖండ్‌కు చెందిన స్థానిక హిందీ పత్రికలు అమర్ ఉజాలా, హిందుస్థాన్ వివాదాస్పద అగ్నిపథ్‌పై ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. ఈ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున యువత సైన్యంలో చేరుతుంది. అసోం, బెంగాల్ రాష్ట్రాల్లో సిఎఎ కీలకమైన ఎన్నికల అంశంగా మారింది. గుజరాత్‌కు చెందిన ఆరు వార్తా సంస్థలు మోడీని ఇంటర్వ్యూ చేశాయి. రాష్ట్ర బిజెపిలో నెలకొన్న విభేదాలపై ఒక్కరు కూడా ఆయన్ని ప్రశ్నలు అడగలేదు.

**తప్పని చెబితే ఎదురు దాడే**

ఇంటర్వ్యూల్లో మోడీ తప్పుడు వాదనలు వినిపించినా, తప్పుడు సమాచారం ఇచ్చినా పాత్రికేయులు వాటిని ఎలాంటి పరిశీలన చేయకుండా గుడ్డిగా క్యారీ చేశారు. ప్రజ్వల్ ఉదంతాన్ని ప్రస్తావిస్తే అలాంటి వాటిని తాను సహించబోనని చెబుతూనే కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజ్వల్ రేవణ్ణ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నదని సమస్యను పక్కదారి పట్టించే యత్నం చేశారు. జెడిఎస్‌తో పొత్తు విషయంలో బిజెపి నేతలు చేస్తున్న హెచ్చరికలను కూడా ఎవరూ ప్రస్తావించలేదు.

**అబద్ధాలు– అభాండాలు**

మత ప్రాతిపదికన విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం ప్రమాదకరం కాదా? అని ఓ పాత్రికేయుడు ప్రశ్నిస్తే ఈ అంశం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్నదని అబద్ధం చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి 400కు పైగా స్థానాలు కోరుకుంటోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణను టివి9 నెట్‌వర్క్ పాత్రికేయులు ప్రస్తావించినప్పుడు మోడీ సుదీర్ఘమైన సమాధానం ఇస్తూ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో నీరుకార్చిందని ఆరోపించారు. అత్యధిక మెజారిటీ ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని నలుగురు బిజెపి నాయకులు బాహాటంగా చెప్పడాన్ని ఎవరూ గుర్తు చేయలేదు. ఎన్నికల బాండ్లపై కేవలం నాలుగు ఇంటర్వ్యూల్లో మాత్రమే మోడీని ప్రశ్నించగా, ఆయన ఆ పథకాన్ని సమర్థించారు. ఎన్నికల బాండ్ల పథకం ద్వారా కార్పొరేట్ సంస్థలు, బిజెపి మధ్య చోటుచేసుకున్న క్విడ్‌ప్రోకో సంబంధాలపై మోడీని ఎవరూ ఏమీ అడగలేదు.

**అది ప్రజల నినాదమేనట**

మోడీ ఇంటర్వ్యూల్లో తరచూ వినిపించిన మరో పదం '400 ప్లస్'. బిజెపి కార్యకర్తలకు ఆత్మసంతృప్తి కలిగించేందుకే మోడీ ఈ నినాదాన్ని ఎత్తుకున్నారన్న విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ప్రధాని చెప్పుకొచ్చారు. ఎన్డీయేకు ఇప్పటికే 400కు పైగా స్థానాలు ఉన్నాయని అంటూ '2019లో ఎన్డీయే సుమారు 359 స్థానాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు మా వైపే ఉన్నాయి. అంటే మరో 35 స్థానాలు కలిశాయి. ఈశాన్య ప్రాంతం ఎంపీలు కూడా మా పక్షానే ఉన్నారు' అని వివరించారు.

**దక్షిణాదిపై ఫోకస్**

మోడీ తన ఇంటర్వ్యూల్లో దక్షిణాది మీడియా సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ఏడు సంస్థలకు ఆయన ఇంటర్వ్యూలు ఇచ్చారు. గుజరాత్ తర్వాత ఆయన ఎక్కువగా దృష్టి సారించింది దక్షిణాది పైనే.

# ఆప్‌ను ఖతం చేయటానికి ప్రధాని మోడీ వ్యూహం

(మొదటి తరువాయి)

న్యాయవాది ఇప్పటికే కోర్టులో స్టేట్‌మెంట్ ఇచ్చారని కేజ్రీవాల్ వెల్లడించారు. ఖాతాలను ఇప్పుడే ఫ్రీజ్ చేస్తే ఆప్‌కు సానుభూతి లభిస్తుందనే ఉద్దేశంతో, లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆ పని చేసేందుకు కాషాయ పాలకులు స్కెచ్ వేశారని విమర్శించారు. ఎన్నికల అనంతరం పార్టీ కార్యాలయాన్ని దిగ్బంధించి, రోడ్డు మీదకి తీసుకువస్తారని దుయ్యబట్టారు. బీజేపీ ఈ ప్రణాళికలతో ముందుకెళ్తున్నదని కేజ్రీవాల్ పార్టీ శ్రేణులకు తెలిపారు.మరోవైపు ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శ్రేణుల ఆందోళనలతో ఉద్రిక్తంగా మారింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ పిలుపుమేరకు కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఉదయం నుంచే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా వారితోనే ఉన్నారు. ఆప్ కార్యాలయం నుంచి ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయానికి ఆప్ శ్రేణులు బయలుదేరగానే



పోలీసులు అడ్డుకున్నారు. 144 సెక్షన్ ఉందని, గుంపులుగా వెళ్లడానికి వీల్లేదని అనుమతి నిరాకరించారు. దాంతో ఇరు వర్గాలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మంత్రులు, ఆప్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆప్ నేతలు భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలను సాధించాలి

### – వర్ధంతి సభలో డబ్బికార్




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దనిత కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడారని చెప్పారు. దున్నే వాడికి భూమి ఇవ్వాలని అనేక ఉద్యమాలు జరిపారని చెప్పారు. ఆయన చేసిన పోరాటాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని తెలిపారు ఆయన చూపిన మార్గాన్ని నేటి కార్యకర్తలు నడుచుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జగదీష్ చంద్ర, రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరశురాములు, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, ఆయూబ్, సీతారాములు,, వినోద్ నాయక్ సత్యనారాయణ రావు,రొంది శ్రీనివాస్, సైదులు,అరుణ, పులమ్మా తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
-యువత కు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న...
మానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్



**తరంగాలు/కేసముద్రం/**

ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డానియల్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మరియు మహబూబాబాద్ జిల్లా పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున మాట్లాడిన వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.కాబట్టి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మానుకోట జిల్లా పట్టబద్రుల ఉప ఎన్నిక జిల్లా ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్, మాట్లాడుతూ ప్రజల పక్షాన ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ తరఫున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఎంతోమంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి ని మనం ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని,అంతేగాక దేశం లేనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టు రి ఖాల్ ని పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుంది అని కోరారు..ఇలాంటి నిస్వార్థమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరలు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,రమేష్ గౌడ్, విద్యాసాగర్,వెంకన్న, సత్యనారాయణ, నాగిరెడ్డి, వరలక్ష్మి ,రామచందర్ పార్టీ కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలి

-సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్స్ ఎ. రాజన్న, దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరో నలుగురు కామ్రేడ్స్ ను వెంటనే కోర్టులో హాజరు -పర్చాలి. సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్




**తరంగాలు/కేసముద్రం/**

కే సముద్రం అంబేద్కర్ సెంటర్ లో అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం లో భాగంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్ రాజన్న దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరొకరిని వరంగల్ పోలీసులు ఆరెపల్లి సమీపంలో అరెస్టు చేశారని, వారికి ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కెసిఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నదని,గతంలో తాడువాయి లాంటి కుట్ర కేసులు ప్రజాసంఘాల నాయకులపై ఉపరాజ ద్రోహం కేసులు కేసీఆర్ ప్రభుత్వం బనాయించిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూసపల్లి కుట్రకేసిన బనాయించడంతోపాటు విప్లవ,ప్రజాసంఘాల కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధం కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. దేవి రెడ్డి తదితరులను అరెస్టు చేసి 24 గంటలకు సమయం కావస్తున్నా వారిని అరెస్టు చేసిన విషయం ప్రకటించడం లేదని అన్నారు. వారి ప్రాణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా చట్ట ప్రకారం వారిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ కేసముద్రము, తొర్రూర్ సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వరరావు, మహ్మద్ మాదార్, బట్ట మేకల రాజు, బెజ్జంకి బ్రహ్మాచారి,మునిగంటి సుధాకర్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే సమాజంలో గుర్తింపు



**తరంగాలు / సంగెం**

సంగెం మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు శిబిరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా జ్యోతిబాపులే బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయ కమలాపూర్ ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య హాజరై మాట్లాడుతూ విద్యతోనే నేటి సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. మార్గం సంస్థ నిర్వాహలను అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థులు కేవలం తరగతి గదికి పరిమితం కాకుండా చదువుతోపాటు ఆసక్తి ఉన్న కళల్లో రాణించాలని విద్యార్థులు కలల పట్ల ఆసక్తి పెంచుకోవడంతో పాటు వాటిల్లోని సృజనాత్మకత, కళా నైపుణ్యాలు వెలికి తీయడానికి సమ్మర్ క్యాంప్ ఎంతోఉపయోగపడుతుందన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ సురేశ్, సింగారపు బాబు, ఉపాధ్యాయులు క్రాంతి, మాంకాల యాదగిరి, పరిమళ, కరుణ శ్రీ ,కిషన్ కుమార్, వెంకటేశ్ ,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో రైట్ అప్,2డాక్టరేట్ గ్రహీత ప్రసాదరావును సన్మానిస్తున్న ప్రముఖులు

-డాక్టరేట్ అవార్డు గ్రహీతశీలం ప్రసాద్ రావు కి ఘన సన్మానం



**తరంగాలు //కొణిజర్ల//**

తపాలా శాఖలో 42 సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో పనిచేసే అసిస్టెంట్ డైరెక్టర్గా పదవి విరమణ పొందిన శ్రీ శీలం ప్రసాద్ రావు డాక్టరేట్ అవార్డు అందుకొని తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా వారికి జాతీయ అంబేద్కర్ సేవా రత్న ,దళిత రత్నఅవార్డుల గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు .తొలుత ప్రసాదరావుకు సాదరంగా స్వాగతం పలికి వారి యొక్క సేవలను కొనియాడి సాల్వాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తపాలా శాఖలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొంది తద్వారా సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటూ ప్రస్తుతం న్యాయవాదిగా మూడు సంవత్సరాల పాటు న్యాయవాది విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుంటూ వివిధ సేవా కార్యక్రమాలలో తమదైన పాత్ర పోషిస్తున్నటువంటి ప్రసాదరావు యొక్క సేవలను ఆయన కొనియాడారు. రానున్న కాలంలో వారి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని వారు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా మరిన్ని ఉన్నతమైనటువంటి అవకాశాలను పొంది సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ సెక్షన్ సూపర్వైజర్ డివి రమణ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ ప్రముఖ జర్నలిస్టు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు..

-జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తరంగాలు /మహబూబాబాద్**



వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలికి ఎన్నికలు మే 27 న ఉన్నందున అట్టి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ తేదీ 20.05.2024 నుండి 24.05.2024 వరకు ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ఉంటుందని, జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ పేర్కొన్నారు.

## రెవిన్యూ కార్యాలయంలో విద్యార్థుల కు కాలేజీ అడ్మిషన్ కొరకు సర్టిఫికెట్. లు వెంటనే ఇవ్వాలి

-టీ ఎస్ ఎస్ ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.

**తరంగాలు //ఖమ్మం టౌన్ //**

తెలంగాణ రాష్ట్రం లో అడ్మిషన్స్ జరుగుతున్న సమయం కావున విద్యార్థుల కు



సకాలంలో ఆదాయ, కుల ,నివాసా ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్నను గెలిపించండి

-జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్...



తరంగాలు /సంగెం

గీసుకొండ మండలం.
ప్రజా సమస్యలపై యువత విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాడి గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తూ కుటుంబ అరాచక పాలనను గద్దె దించే దానిలో ప్రధాన పాత్ర పోషించిన తీన్మార్ మల్లన్నను వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ కోరారు గత ప్రభుత్వం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను లొసుగులను బయటపెడుతున్న క్రమంలో తీన్మార్ మల్లన్న ను ఎన్నో చిత్రహింసలకు గురిచేసి ఎన్నో రోజులు జైల్లో పెట్టిన కూడా ప్రజా సమస్యల పై యువత విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాడిన వ్యక్తి శక్తి తీన్మార్ మల్లన్న. అలాంటి వ్యక్తికి పట్టభద్రులు 100% సహకరించి ప్రత్యర్థులకు డిపాజిట్ గల్లంతయ్యే విధంగా గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ కోరారు తీన్మార్ మల్లన్న పై లేనిపోని అపనిందలు ప్రత్యర్థులు వేసే పనిలో ఉన్నారు పట్టబద్రులు అవి ఏమి నమ్మకుండా మల్లన్నను గెలిపించవలసిన అవసరం ఉన్నదని గెలిపించాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి..... సరేగాని తులం బంగారు ఏమైంది

-కెసిఆర్ పథకాలు యధావిధిగా ఇవ్వడానికా మీకు అధికారం ఇచ్చింది..
-రాష్ట్ర బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల శారద



తరంగాలు -వనపర్తి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి కోసం 725కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు అట్టహాసంగా ప్రకటించి మహిళలను మభ్యపెట్టడాన్ని నందిమల్ల శారద తీవ్రంగా ఆక్షేపించారు. కెసిఆర్ ఇచ్చిన పథకాలకు మించి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని అవే పథకాలను యధావిధిగా అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీరు ఇచ్చిన మాటప్రకారం కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారు ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500రూపాయలు ఇస్తామని,అర్హులైన మహిళలకు స్కూటీలు ఇస్తామని,మహిళలకు కెసిఆర్ కిట్టు పథకాన్ని కొనసాగిస్తామని,గ్యాస్ సబ్సిడీ ఇస్తామని,స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ ఋణాలు ఇస్తామని చెప్పి మోసం చేసింది అని అన్నారు. ఇప్పుడు ప్రధానంగా కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని కోత పెట్టడం అన్యాయమని అన్నారు.

## వెల్దండ మండలంలో తప్పిన పెను కారు ప్రమాదం



తరంగాలు -వెల్దండ

వెల్దండ మండలంలో శ్రీశైలం హైవే పై మరియు గుండాల రోడ్ సైడ్ కు ఉన్నటువంటి టీ స్టాల్ ను హైదరాబాద్ వైపు నుండి వచ్చినటువంటి వోక్స్ వ్యాగన్ కారు టీ స్టాల్ ను బలంగా గుద్దుకున్న దీనితో టీ స్టాల్ పూర్తిగా దెబ్బ తిన్నది. కారులో ఉన్నటువంటి వారికి స్వల్ప గాయాలకు బయటపడ్డారు. అదృష్టవశాత్తు టీ స్టాల్ మూసి ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు అంటున్నారు.

## శ్రీశైలంలో భక్తులకు చుక్కలు చూపించిన ట్రాఫిక్..



తరంగాలు -శ్రీశైలం: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం, వేసవి సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు.. ఆన్లైన్ ద్వారా టికెట్లు పొందిన భక్తులు శ్రీమల్లికార్జున స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాధారణ భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు.. భక్తుల రద్దీ పెరగడంతో టోల్‌గేట్ మలుపు వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పెద్ద ఎత్తున వచ్చిన వాహనాలు శివపార్వతుల విగ్రహాల వద్ద నిలిపివేయడంతో ఆలయానికి వచ్చి తిరిగి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రద్దీ రోజుల్లో ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దడంతోపాటు, సమస్యలు తలెత్తకుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు..

## భక్తిశ్రద్ధలతో వేణుగోపాలస్వామి కల్యాణం



తరంగాలు -తుర్కయాంజాల్

తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం లో శ్రీశ్రీ శ్రీ..రుక్మిణి సహిత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈకార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి , హయత్ నగర్ మాజీ వైస్ ఎంపిపి మల్ రెడ్డి యాదిరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు , కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను ఆదరించండి: చింత క్రాంతి




తరంగాలు -గోవిందరావుపేట

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ నల్గొండట ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న నీ ఆదరించి గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామం నందు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య యూత్ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి హాజరై మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని గెలిపించాలని చదువుకున్న యువతను కోరారు. గత పదేండ్ల పాలనలో దొరల అహంకారం, అక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిందని, యావత్తు తెలంగాణ ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని శ్రీమతి సోనియా గాంధీ గారు ఇస్తే, బి.ఆర్.ఎస్.పార్టీ తెలంగాణ ప్రజల ఆస్తులను కొల్లగొట్టి, విద్య, ఉద్యోగాలు లేకుండా యువతను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఐదు నెలల్లో కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత పద్ధతిలో ఎంపిక చేసింది, మెగా డిఎస్సీ వేసింది, ములుగులో వైద్య కళాశాల ప్రారంభం చేసి, వైద్య కళాశాల యందు అలాగే ఆరోగ్య శాఖా యందు కూడా ఉద్యోగ భర్తీ చేపట్టిందని అన్నారు. తీన్మార్ మల్లన్న కూడా ప్రశ్నించే గొంతుక అని, గత ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ఎప్పటికప్పుడు ప్రశ్నించి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు అని, ప్రజల కష్టాలను, నష్టాలను అంచనా వేసిన వ్యక్తి కనుక ప్రతి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, గొంది కిరణ్, చెరుకుల సురేష్ తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి


-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్
-ంయువత కు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న...



తరంగాలు /నర్సింహుల పేట

నర్సింహులపేట మండలంలోని బొజ్జన్న పేట గ్రామంలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్ట బద్రుల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ని గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడిపెల్లి శ్రీను అధ్యక్షతన ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలిని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మాట్లాడుతు.. వామ పక్షాలు, మేధావులు బలపరిచిన అభ్యర్థి నిరుద్యోగు ల గొంతుక ను చట్ట సభలోకి పంపాలిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెల శ్రీనివాస్ రావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిర్ర. సతీష్, నర్సింహుల పేట గ్రామ యూత్ అధ్యక్షులు కాస యాకయ్య, బొజ్జన్న పేట గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం ఉచిత వాహన సేవ



తరంగాలు-కల్వకుర్తి

యెన్నమ్స్ హాస్పిటల్ వారి హరి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచ్చిత వాహన సేవ, ఉచిత వైద్య శిబిరం కల్వకుర్తి లో ఉదయం పది గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎంఎల్ఏ కాసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరు అయ్యారు.తరువాత జె పి నగర్ వద్ద శ్రీ సీత రామచంద్రుల కళ్యాణానికి హాజరు అయ్యారు.

## శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవలో పాల్గొన్న మంత్రి జూపల్లి



తరంగాలు -వనపర్తి

వనపర్తి జిల్లా పాన్ గల్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉత్సవాలలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పాల్గొని వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి జూపల్లి ని శాలువతో సన్మానించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న అంతరాష్ట్ర సీనియర్ విభాగం బండలాగుడు పోటీ కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఇతర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి



తరంగాలు -ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత, ఉత్తమ పార్లమెంటే రియన్ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ.. భారత దేశం లో మొట్ట మొదటి సారిగా వ్యవసాయ కార్మిక సంఘం ను స్థాపించిన మహోన్నత నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు.

## కబ్జాలకు గురవుతున్న పార్క్ స్థలాలు

**-కబ్జాకోరులతో కుమ్మక్కైన అధికారులు**
**-కబ్జాలపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించాలి**



**తరంగాలు- ఘట్కేసర్ ప్రతినిధి**
ఒమేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో పార్క్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పార్క్ స్థలానికి చేరుకొని పరిశీలించి పనులను నిలిపివేయించటం జరిగింది%ౌ%దీనిపై సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి ఇదివరకే కలెక్టరు మరియు హెచ్ఎండిఏ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్య తీసుకోకపోవడం వలన కింద స్థాయి అధికారులు పెద్ద ఎత్తున లంచాలకు మరిగి కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాకోరులకు అప్పనంగా అప్పచెబుతూ వారికిసహకరిస్తున్నారు.కబ్జాకోరుల నుండి స్థలాన్ని కాపాడే కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు మచ్చ సందీప్,వార్డు సభ్యులు మల్లేశ్, నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి,చిలకమారి మహేశ్,గడీల బాబు,కాసుల వెంకటేష్, గ్రామ యువత పాల్గొన్నారు

## భారత మాత చిత్రపటానికి నారీశక్తి మహిళా సంఘం ప్రత్యేక పూజలు



**తరంగాలు- ప్రతినిది, రామన్నపేట**
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. భారత్ మాత చిత్రపటం ముందు జ్యోతులను వెలిగించారు.మంగళ హారతులతో దేశభక్తిని చాటుతూ ప్రత్యేక పాటలు పాడారు. భారతదేశ గౌరవాన్ని, సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతామని తెలిపారు. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు,శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాల్ల పద్మ, రాపాక వైష్ణవి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి , బచ్చలి అనిత, అమృత, చామకూర అరుణ, బి. హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మల్లీశ్వరి,హిమవర్ష,మోక్ష, ఉప్పల స్వప్న తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

## మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం



**తరంగాలు- ప్రతినిధి రాజాపేట**
రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల కాకళ్ళ కరుణాకర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆదివారం రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేసారుఈ కార్యక్రమంలో కాకళ్ళ ఉపేందర్,రేగు ఎల్లయ్య , శ్రీశైలం,మేక ఐలయ్య,జన్నే శీను,మల్లేశం,కనకయ్య, ఉపేందర్,గుర్రం శ్రవణ్,భరత్, రవి,ఐలయ్య శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో శ్రీ వాసవి అమ్మవారి జయంతి ఉత్సవాలు

**తరంగాలు- ప్రతినిధి రాజపేట**



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి అమ్మవారి జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఆర్యవైశ్య మహిళలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో అమ్మవారి చిత్రపటం ముందు సామూహికంగా కుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులతో భక్తి పాటలు పాడుతూ కొలిచారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

**-శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం**
**-మర్కుక ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం**



**తరంగాలు- ప్రతినిధి రాజాపేట,**
ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం రాజపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు.రాజపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో, రఘునాథపురం,చల్లూరు, కాల్వపల్లి,గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయిఅనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేట లో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది.శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది.ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది.అభయాంజనేయ స్వామి ఆలయం,శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం,శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం,శ్రీ వేంకటేశ్వర స్వామి వారి (మఠం) ఆలయం,పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు.మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ,నాల్ల శేఖర్,బెజుగం చంద్రశేఖర్, కటకం లక్ష్మణ్,ఉప్పల రమేష్,తదితరులు వున్నారు.ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## ఆదర్శ ప్రజానేత సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**-వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుందరయ్యకు ఘన నివాళులు**



**తరంగాలు- హైదరాబాద్ ప్రతినిధి**
ప్రజా సమస్యల ఫైళ్లను తన సైకిల్ స్టాండు కు కట్టుకొని సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లిన ఆదర్శ ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకమని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల సుందరయ్య పార్క్ ప్రెసిడెంట్ రూపుల వివేక్ అన్నారు ఆదివారం వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోని స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాక నిజాం రాచరిక పరిపాలనకు వ్యతిరేకంగా భూస్వాముల దాష్టీకాలకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు.పేదలనే తన పిల్లలుగా భావించి కించిత్తు స్వార్థం లేకుండా నిస్వార్థంగా నిరాడంబరంగా తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన యోధుడని కొనియాడారు ప్రతీ ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఆయన నుండి స్ఫూర్తి పొందాలన్నారు రాజకీయాలంటే ప్రజాసేవ అని రుజువు చేసిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ వి నాగభూషణం పార్క్ జనరల్ సెక్రెటరీ వెంకటస్వామి గౌడ్,పార్కు మాజీ ప్రెసిడెంట్ సలిపెల రమేష్ రెడ్డి,సీనియర్ వాకర్ సభ్యులు ఐలినేని కిషన్ రావు,రవికుమార్ సాగర్ రెడ్డి, రాఘవరెడ్డి,కందుకూరి నర్సిహ్మా,మనోహర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,నారాయణ అంజయ్య,నారాయణ గౌడ్, వాకర్స్ క్లబ్ సభ్యులు తీగల సాగర్,టీ స్కైలాబ్ బాబు,కోట రమేష్ తదితరులుపాల్గొన్నారు

## సుందరయ్య జీవితం ఆదర్శనీయం

**-భారతదేశంలో మొట్టమొదటి సారిగా కూలీ సంఘాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడు**
**-దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య**



**తరంగాలు- రామన్నపేట ప్రతినిధి**
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజలకు ఆదర్శనీయమని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ అన్నారు సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా నీర్నెముల గ్రామంలో పార్టీ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ వల్లే వెంకట్ రెడ్డి ఆవిష్కరించగా అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్రభాగాన నిలిచారని,భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన వాటాగా వచ్చిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకుపంచి ఇచ్చిన ఘనత సుందరయ్యకే దక్కిందని అలాగే శాసనసభ్యులు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిడారంబరముగా జీవితాన్ని సాదాసీదాగా గడిపిన సుందరయ్య ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని అన్నారు తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలను దొరలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి అటువంటి గొప్ప నాయకుడని దొరల నుండి రజాకారుల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి,బోయిని మల్లేశం,నాగటి లక్ష్మణ్,నేమనంది లింగయ్య, నాగటి అంజయ్య,సుర్వి యాదయ్య,బల్లెం సత్తయ్య,ఏబూషి సాయిలు,పద్మమ్మ,లింగమ్మ,పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి,బోయిని రామచంద్రం,కొత్త సిద్దయ్య, మునుగోటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది : సుదీర్ రెడ్డి

**-బాధితుడు రమేష్ కి ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**



**తరంగాలు-ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ తో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనంకు చెందిన రమేష్ మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్కకుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు)ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగిందిఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకుసీ.యం.సహాయ నిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకుసీ.ఎం.సహాయ నిది అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో అనిత,మున్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ న్యూరో విజన్ సెంటర్ ప్రారంభోత్సవం





**-ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలి : కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**తరంగాలు-ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ ఎస్ కే డి నగర్ లో డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో నూతన స్వర్ణ న్యూరో విజన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో న్యూరో విజన్ సెంటర్ ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని నూతన హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని,వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యజమాని కర్నాటి అనంతము,డాక్టర్ సుభాష్,కాలనీ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి,చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత,సీనియర్ నాయకులు శ్రీధర్ రావు,డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రుల వైపే

**-పోరాడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న నుఅత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**


**తరంగాలు- సూర్యాపేటజిల్లా ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రుల వైపు ఉంటుంది అని,పోరాడి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న నుఅత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారుఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో శాసనమండలి పట్టపద్రుల ఎన్నికల సమావేశం లో మాట్లాడారు.మల్లన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ప్రజలను హింసిస్తున్న ప్రభుత్వ పాలకులపై కొట్లాడి ప్రభుత్వాన్ని గద్దదించే వరకు పోరాడిన వ్యక్తిని అని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నా వెన్ను తట్టి నిలిచారని అన్నారు.ఇప్పుడు జరిగేది మేధావుల ఎన్నిక కాబట్టి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ను రద్దు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారు, మరోపక్క అదే పార్టీకి సపోర్ట్ చేసే పార్టీ వాళ్ళు వస్తున్నారు తస్మాన్ జాగ్రత్త అలాంటి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి భారత రాజ్యాంగాన్ని,పేద ప్రజలను రక్షించే కూటమి సూర్యాపేటలో వార్ వన్ సైడ్ మాత్రమే ఉండాలని కోరారు.కెసిఆర్ మీద ప్రజల కోసం కొట్లాడితే నా కుటుంబం పైన చిత్రహింసలు గురిచేశారన్నారు.ఈరోజు అదే పరిస్థితి కెసిఆర్ కూతురుకు రాలేదా అని హెచ్చరించారు.ఇదే సూర్యాపేటలో మంత్రి రెండు డీసీఎంలలో జనాల్ని పంపించి నా ఆఫీస్ పైన దాడి చేయించారు.అలాంటి వాళ్ళను శ్రీకృష్ణ జన్మభూమికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు.కెసిఆర్ ఉద్యోగులకు 317 జీవో తీసుకొచ్చి భార్యా పిల్లల్ని దూరం చేశారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ లో గ్రూప్1,గ్రూప్ 2, గ్రూప్ 4, ఎస్ ఎస్ సి,ఇంజనీరింగ్ కోర్సులలో అన్నిట్లో స్కాములు జరిగాయని,30 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్డర్ కాపీ ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని తొలగించి జిపిఎస్ విధానం తీసుకొస్తామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని తెలిపారు.పేదవాడికి కష్టం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదవాళ్ల తరఫున ఉంటుందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏలు తప్పకుండా చెల్లించే విధంగా కృషి చేస్తామని అన్నారు.అనంతరం మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సూర్యాపేట జిల్లాలోని అన్ని ఓట్లు తీన్మార్ మల్లన్నకు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రుల వైపు ఉంటుందని తెలిపారు.గత ప్రభుత్వం మీద ఎన్ని అడ్డంకులు వచ్చినా కానీ, పోరాడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న నుఅత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు.గెలిచిన తర్వాత విజయోత్సవ ర్యాలీ మొట్టమొదట సూర్యాపేటలోనే ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్,చకిలం రాజేశ్వరరావు, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, సిపిఎం నాయకులు మల్లు లక్ష్మి,మల్లు నాగార్జున రెడ్డి,అంజద్ అలీ,ధరావత్ వీరన్న నాయక్,సురేష్ రావు, కాకి కృపాకర్ రెడ్డి,కేక్కిరేణి శ్రీనివాస్,దామిడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

**తరంగాలు- ప్రతినిధి రాజాపేట**



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీశ్రీశ్రీ యతి వర భావానంద భారతి స్వామి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురువు ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పునస్కరించుకుని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవ సమాజం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవముగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు ,వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, బింగి శివరాజ్ ,బొద్దుల వెంకటేశం ,శ్రీమతి మాడూరి సునంద, వెంగల్ దాస్ శ్రీలత, అవధూత శ్రీను, చెన్న బాల సిద్దులు ,బెజగం ఆత్మలింగం, దుడుక బాలాజీ, సామల రమేష్ బల్ల నాగభూషణం, మహేశ్వరం చంద్రమౌళి ,మద్ది లక్ష్మీనారాయణ ,రేగొండ వెంకటేశం చెట్లపల్లి శ్రీధర్ ,ఉప్పల రమేష్, కొండ సురేష్, బొడ్డు పాండరి ,బిజ్జాల ఈశ్వర్, సామల గౌతమ్ కృష్ణ, బిజ్జాల నరసింహులు, బల్లవివేక్, లోక శ్రీనివాస్ ,చిప్ప సుదర్శన్ ,కటకం శ్రీనివాస్ ,బొమ్మ వెంకటేశం ,ఆడపు శివ, బూరెల శ్రీనివాస్ ,లోక వెంకటేష్, వెంగల్ దాస్ నర్సింలు, భరత్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బియ్యం అందజేసిన నమిల కేదారి గౌడ్,నరేష్ గౌడ్ లు



**తరంగాలు- ప్రతినిధి -రాజాపేట**

రాజాపేట గ్రామంలో మరణించిన కాకల కర్ణాకర్ కుటుంబానికి ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడు, నరేష్ గౌడ్ లు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్,ఐలయ్య, భరత్,చింటూ,మల్లేశం, సాయి, కరుణాకర్, నవీన్, భాను, భూపాల్, మంకయ్య, ప్రశాంత్, శ్రీను, శ్రావణ్, అవినాష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలి : మేడిశెట్టి సురేష్

**తరంగాలు- -రాజాపేట**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజాపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్ పత్రులను కోరారు. ఆదివారం ఆయన రాజాపేట లో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న,జరగబోయే ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. కష్టకాలంలో విద్యార్థులను ఆదుకున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తనకున్న ఆస్తిని కూడా ప్రభుత్వానికి ఇచ్చిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని గుర్తు చేశారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవం



**తరంగాలు--పటాన్ చేరు ప్రతినిధి**

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చౌటకూరి బలరెడ్డి,కౌన్సిలర్ బిజిలి రాజు,కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, సీనియర్ నాయకులు కాటా రాజు గౌడ్, చంద్రశేఖర్,అనిల్, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూలాజికల్ పార్క్ సందర్శకులకు కృతజ్ఞతలు : డిప్యూటీ క్యూరేటర్ ఏ నాగమణి



**తరంగాలు- -హైదరాబాద్ ప్రతినిధి**

ఓనెహ్రూ జూలాజికల్ పార్క్కు ఆదివారం 25,600 కంటే ఎక్కువ మంది సందర్శకులు వచ్చారు,ప్రజలకు ఆదివారం సెలవులు ముగుస్తాయి.దీనికి సంబంధించి జూ యాజమాన్యం అదనపు బుకింగ్ కౌంటర్లను తెరిచింది వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ టిక్కెట్ల బుకింగ్ సిస్టమ్ను ప్రసారం చేసింది. సజావుగా నిర్వహణ కోసం కేటాయించిన నిర్దిష్ట పాయింట్ల వద్ద అదనపు భద్రత సిబ్బంది అందరినీ అప్రమత్తం చేశార ఈ సందర్భంగా శ్రీమతి మాట్లాడుతూహైదరాబాద్లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ డిప్యూటీ.క్యూరేటర్ ఎ.నాగమణి,ఆదివారం సెలవుదిన యాత్రగా జూను ఎంచుకున్నందుకు సందర్శకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, దీనికి తోడు సందర్శకులకు అవగాహన కల్పించేందుకు వన్యప్రాణుల సంరక్షణ సంతానోత్పత్తి కార్యక్రమంపై ఒక షార్ట్ మూవీని ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శించారు

# తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం విజయవంతం



**తరంగాలు--ఆమనగల్లు**

ఈరోజు ఆమనగల్ మండల కేంద్రంలో వందేమాతరం ఫౌండేషన్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరంలో భాగంగా తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన వందేమాతరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి యద్మ మాధవ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీ బట్టు నర్సిరెడ్డి మాజీ గార్లు జ్యోతి ప్రజ్వలతో ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు. వేసవి శిక్షణ శిబిరాలలో శిక్షణ పొందుతున్న అటువంటి విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని చదువులలో మెలకువలు , సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు తోడ్పాటునందిస్తాయని ముఖ్య అతిథులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో , శిక్షణ శిబిరం ఇన్చార్జి ధన లక్ష్మమ్మ అకాడమీ సభ్యులు దారెడ్డి అభినవరెడ్డి , శ్రీశైలం,శేఖర్ మరియు వాలంటీర్లు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు ...

# రైతుల కష్టార్జితమైన పంటను కొనుగోలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

**- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**
**-వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో తూకం కాంటాల అందజేత**



**తరంగాలు-** ఘట్కేసర్ ప్రతినిధి

ఎన్నికల సమయంలో సంఘటితమైన ఓటు బ్యాంకు రూపంలో కనిపించే రైతులకు కల్లబొల్లి మాటలు మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం రైతులను నట్టేట ముంచడంలో ముందుంటుంది అని ధ్వజమెత్తిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదివారం ఆయన రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ తో కలిసి ఎదులాబాద్ లోని వడ్ల కొనుగోలు సెంటర్ ను సందర్శనలో వడ్ల కొనుగోలు కొరకు కాంటాలు,సంచులు,లిఫ్టింగ్ కొరకు కార్మికులు కొరత వంటి అంశాలను రైతులు వారి దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పంట కొనుగోలు విషయంలో మద్దతు ధర,కూలీల చార్జీలు,సంచుల సరఫరా దగ్గర నుండి ఆకరికి సూది డబ్బుడం వరకు అన్ని సమకూర్చుతున్న ప్రైవేటు దళారులకు లబ్ది కొరకు ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న జాప్యం వల్ల రైతుల శ్రమ మొత్తం వర్షార్పణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి అని,ఇప్పటికైనా దళారుల పక్షాన కాకుండా ప్రజల పక్షాన నిలిచి పంట కొనుగోళ్లను వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు అదే సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాల్లో తూకం కాంటాల కొరత విషయంలో తక్షణమే స్పందించి వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 తూకం కంటాలను కొనుగోలు చేసి అందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా అక్కడున్న రైతులు స్పందిస్తూ ఇంతకు పూర్వం 4 కాంటాలను అందించి ఇప్పుడు మరలా 2 కంటాలను కొనుగోలు చేసి ఇచ్చిన వైఎస్ఆర్ గారు నిజంగా ప్రభుత్వం లాంటి పెద్ద వ్యవస్థలు తమ సమస్యల పట్ల విఫలం అయిన చోట ప్రత్యామ్నాయ వ్యవస్థగా మారి సహాయం చేయడం తాము ఎల్లప్పుడూ మార్చిపోమని పేర్కొన్నారు.

# సర్పంచిగా సేవలు అందించాను అంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే సాధ్యం అయింది

**- రూప్ సింగ్ నాయక్ మాజీ సర్పంచ్ ఘణపురం**

**తరంగాలు- ఘట్కేసర్ ప్రతినిధి**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 162వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం రోజు ముఖ్యఅతిథిగా నానావత్ రూప్ సింగ్ నాయక్ మాజీ సర్పంచ్, ఘనాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, రూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ భారతదేశం లో ఒక అంటరాని కులములో పుట్టినందుకు తిండికి, నీలకి, గుడ్డకి, చదువుకి, ఆత్మగౌరవానికి అలా ప్రతి ఒకదానికీ కోసం పోరాడి, ఈ ఒక అంటరానితనం నా తోనే పోవాలి, భవిషత్ తరలకి ఒక నూతన ప్రపంచాని భారత రాజ్యాంగా తో ఆంధించారు అని తెలియజేసారు. వాటియొక్క ప్రతిఫలమే ఈ రోజు ఈ నానావత్ రూప్ సింగ్ నాయక్ అని తెలియజేసారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడానికి అందరు ముందుకి రావాలని పిలుపునిచ్చారు, అంబెడ్కర్ మన కోసం పస్తులు ఉండి మనకోసం పాటుపడిన వ్యక్తి. అంబెడ్కర్ ఆశించిన కుల నిర్మూలన కూడా జరగాలని కూడా ఆశిస్తూ జై భీం తెలియజేసుకుంటున అన్నారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. 15 మే 1936 లో అంబెడ్కర్ జాత్ పాత్ తొడక్ మండల్ ప్రసంగం కోసం కుల నిర్మూలన అన్నిలేషన్ అఫ్ క్యాస్ట్ రచించారు, కుల నిర్మూలన రచించి 88 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో కుల నిర్మూలన పుస్తకం కోసం తెలియజేసారు భరత్ కుమార్ గారు. ఈ రచన ప్రసంగం భారతదేశపు కుల వ్యవస్థలో సతి, బాల్య వివాహాలు, అస్పృశ్యత వంటి అనేక సాంఘిక దురాచారాలు ఉన్నాయని తెలియజేసారు. ఇక్కడే ఇతర దేశాలలో ఉన్న ఇటువంటి వ్యవస్థలతో పోలిస్తే కుల వ్యవస్థలో తేడాలు




ఏమిటి అన్నది కూడా చర్చించి "కుల వ్యవస్థ ఉత్త శ్రమ విభజన కాదు, శ్రామికుల విభజన కూడా" శ్రామికులని శ్రేణీకరించి ఈ పని గొప్ప, ఈ పని కాదు అన్న విభజన చేయడం ఇతర దేశాల వ్యవస్థలలో లేదు అని తీర్మానించాడు బాబాసాహెబ్. అలాగే కుల వ్యవస్థ ఆర్థికంగా కానీ, సామాజికంగా కానీ దేశానికి మేలు చెయ్యదు అని తన వాదనలతో నిరూపించాడు. కుల వ్యవస్థ దేశంలో హిందువుల మధ్య ఐక్యత లేకుండా చేసింది అని వాదించాడు. భారతదేశానికి వివక్షలేని, స్వతంత్రం, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉన్న ఆధునిక సామాజిక వ్యవస్థ కావాలి అని అన్నాడు. తరువాత కుల వ్యవస్థకు ముందుది, ఇలాంటి భావాలు కలది అని చెప్పబడుతున్న చాతుర్వర్ణ వ్యవస్థ వైపుకి దృష్టి సారిస్తాడు. ఈ చాతుర్వర్ణ వ్యవస్థను వివరంగా చర్చించి, పరిశీలించి, ఆ వ్యవస్థ గురించిన సిద్ధాంతంలో ఉన్న లోపాలను చూపుతూ, అది ఆచరణలో అసాధ్యమని తీర్మానించాడు. తరువాత,కుల వ్యవస్థ నిర్మూలన జరిగితే కానీ దేశాభివృద్ధి జరగదనీ, దేశంలోని ప్రజల మధ్య సమైక్యత ఉండదనీ వాదించాడు. మరి ఈ వ్యవస్థని నిర్మూలించడం ఎలా అన్న ప్రశ్న కి జవాబుగా కులాంతర వివాహాల ని ప్రోత్సహించినా అది చాలదనీ, హిందూ మత గ్రంథాలు, శాస్త్రాల సరైన తాత్పర్యం కంటే జనం దాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నారు అన్నది గమనిస్తే,కుల వ్యవస్థని సమర్థిస్తాయని అనేక హిందువులు భావిస్తున్నారనీ, కనుక వాటిని ధిక్కరించాలనీ అన్నాడు. ఈ విధంగా ఒక మతాన్నే విచ్ఛిన్నం చేసి సంస్కరణలు తేవడం అసాధ్యమని కూడా గుర్తించాడు. చివరగా, ఈ విషయమై ఏలాంటి కృషి చేయాలి ఈ వ్యవస్థ ఉండాలా, పోవాలా? అన్న విషయాలపై హిందువులు కృషి చేయాలనీ, ఈ ప్రసంగం తరువాత తాను హిందూ మతాన్ని వదిలి వెళతాననీ, హిందువుగా, హిందువులతో ఇదే తన చివరి ప్రసంగమనీ చెప్పి ముగించాడు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.

ఆదివారం సూక్తి జి.సచిన్ చెప్పార: స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి, బానిస భావాలూ కలిగిన వ్యక్తికన్నా స్వతంత్ర భావాలున్న బానిస వేయిరెట్లు మేలు అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్అంబేద్కర్ సంఘం బండారి రాందాస్ అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఈడబ్లూస్ కాలనీ గుర్జకుంట్ల నర్సింహ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్, మున్సిపల్ జి.సచిన్ వై.వెంకటేశ్వర్ రావు, కె.మహిపాల్, ఇ.జగదీష్, సి.ఆనంద్, వేమూరి కళ్యాణ్ శ్రీనివాస్, ఎస్.కృష్ణం రాజు, ఇ.విష్ణు, డి.భరత్ కుమార్, జి.సచిన్, జె.సాయి చరణ్, జె.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

**-ఏ1 ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష మొక్కల పంపిణీ**
**-ప్రతి వ్యక్తి 1 మొక్క లేదా 1 చెట్టు నాటడం ద్వారా రానున్న రోజుల్లో ఎండ తీవ్రత తగ్గించ వచ్చు**

**తరంగాలు--విజయవాడ ప్రతినిధి**




కొన్ని భారతీయ నగరాల్లో నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతలు లక్నో 47 డిగ్రీలు,ఢిల్లీ 47 డిగ్రీలు,ఆగ్రా 45 డిగ్రీలు,నాగ్‌పూర్ 49 డిగ్రీలు,కోటా 48 డిగ్రీలు,హైదరాబాద్జి,45 డిగ్రీలు పూణే 42 డిగ్రీలు,అహ్మదాబాద్ 46 డిగ్రీలు,ముంబై 42 డిగ్రీలు,,నాసిక్ 40 డిగ్రీలు ,బెంగళూరు 40 డిగ్రీలు,చెన్నై 45 డిగ్రీలు ,రాజ్‌కోట్ 45 డిగ్రీలు వచ్చే సంవత్సరాల్లో ఈ నగరాలు 50 డిగ్రీలు దాటుతాయి వేసవిలో ఏసీ లేదా ఫ్యాన్ కూడా మనల్ని రక్షించదు

**ఎందుకంత వేడిగా ఉంది..?**

గత 10 ఏళ్లలో రోడ్లు,హైవేల విస్తరణ కోసం 10 కోట్ల చెట్లను నరికివేశారు

**భారతదేశాన్ని చల్లగా మార్చడం ఎలా,,?**

దయచేసి ప్రభుత్వం చెట్లను నాటడానికి వేచి ఉండకండి. శతావరి,బెల్లం,పొట్లు,తులసి, మామిడి,నిమ్మకాయ, జామున్,వేప,సీతాఫలం,జాక్ ఫ్రూట్ మొదలైనవి ఈ గింజలను ఒక్కో గుంతలో మట్టితో పూడ్చివేసి,వేసవిలో రెండు రోజులకొకసారి నీళ్లు పోయండి దీనిని జాతీయ ఉద్యమంగా చేసి, భారతదేశమంతటా 10 కోట్ల చెట్లను నాటండి ఫంక్షన్లు, పుట్టినరోజులు మొదలైన సమయాల్లో రిటర్న్ గిఫ్టులుగా మొక్కలు పంపిణీ చేద్దాం. 1 వాట్సాప్ వ్యక్తి 1 మొక్క మనము సులభంగా 10 కోట్ల మొక్కలను చేరుకుంటాం దయచేసి ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి ఏ 1 ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

**- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు**

**తరంగాలు--నెల్లికుదురు**



పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమల్ల తిలక్ బాబు తెలిపాడు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరమాండ్ల తిలక్ బాబు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశం మ్యూనిస్టు ఉద్యమ నిర్మాత. నెల్లూరు జిల్లా అలగానిపాడు లో పుట్టిన, అణగారిన ప్రజల కోసం అనేక సేవలు చేసి చిన్న వయసులోనే జైలు జీవితం గడిపి ప్రజా సేవలో ఉండి. గొప్ప పార్లమెంటేరియన్ గా పేరు పొంది. విశాలాంధ్రలో ప్రజారాజ్యం. రాసి,వీర తెలంగాణ.సాయుధ పోరాటానికి నాయకత్వం. వహించిన గొప్ప మహానుభావుడు అని అన్నారు. పీడిత ప్రజల అనగారిన వర్గాల ప్రయోజనాల కోసం మార్క్సిజమే సరైనది అని నమ్మి ఉన్నత ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన శ్రమజీవుల పక్షపాతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. వర్ధంతి సభలో బాణాల యాకన్న ఐలు గణేష్ బాబు గౌడ్ గుగులోత్ శ్రీనివాస్ వెంకన్న మోహన్ శోభన్ చాంప్ల మొదలగుకున్నవారు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ భారీగా లీకేజీ

**- వృధాగా పోతున్న నీరు**

**తరంగాలు--మల్హర్ రావు**



మండలంలోని మల్లారం అరేవాగు బ్రీడ్జి, ఇప్పలవద్ద అటవీప్రాంతంలో గుట్టపై మిషన్ భగీరథ వాటర్ ట్యాక్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై భారీగా నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న నాథులు కరువైయ్యారు. ఆదివారం ఉదయం నుంచి నీరు వృధాగా పోతుందని స్థానికులు మిషన్ భగీరథ,గ్రిడ్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం గమనార్హం. ఆదివారం ప్రభుత్వ సెలవు కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పట్టించుకోని లీకైన పైప్ లైన్లకు మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# దీపావళి బరిలో సూర్య 'కంగువ'.?

తమిళ స్టార్ హీరో సూర్య  ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . శివ  దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కంగువ గ్లింప్స్  తో పాటు పోస్టర్‌లు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను 2024లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈ సినిమాను దీపావళికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. సూర్య కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీశ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. కంగువ గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడు.



# జాన్వి కపూర్ కి ఇలాంటి భర్త కావాలట

అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీకపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న 'దేవర'లో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన జాన్వీ ఫస్ట్ లుక్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతేకాదు.. హీరో రామ్‌చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాల్లో కూడా హీరోయిన్‌గా ఎంపికయిందీ అభినవ అతిలోక సుందరి. స్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. ఈ సినిమా ప్రమోషన్లలో కాబోయే భర్త ఎలా ఉండాలనే ప్రశ్న ఎదురైంది జాన్వీకి. దానికి ఈ ముద్దుగుమ్మ ఏం చెప్పిందో తెలుసా..? నా కలలను కూడా తన కలలుగా భావించేవాడు భర్తగా కావాలంటూ మనసులో మాటను బయటపెట్టింది జాన్వీ. 'నాకు ఎప్పుడూ అండగా ఉండాలి. నేను సంతోషంగా ఉండేలా చూసుకోవాలి. నవ్విస్తూ ఉండాలి. నేను ఏడుస్తుంటే పక్కనే ఉండి ధైర్యం చెప్పాలి' అని కాబోయే వాడి గురించి చెప్పుకొచ్చిందీ భామ. తన స్నేహితుడు శిఖర్ పహాడియాతో ఈ బ్యూటీ డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తిరుమల శ్రీవారిని జంటగా పలుమార్లు దర్శించుకున్నారు. అంతేకాదు, తిరుమలలోనే పెండ్లి చేసుకుంటామని జాన్వీ ఇప్పటికే వెల్లడించింది కూడా.

# ఎప్పటికైనా శ్రీదేవి రేంజ్‌కు వెళ్లాలి.. మనసులో మాట బయటపెట్టిన రాధిక



'మెహబూబా' అంటూ తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 'డీజే టిల్లు' లవర్‌గా యువత గుండెల్లో చోటు దక్కించుకుంది నేహా శెట్టి. టిల్లు బతుకును బర్బాత్ చేసిన రాధికగా మరోమారు 'టిల్లు స్క్వేర్'లో గెస్ట్ రోల్‌లో తళుక్కుమన్నది. త్వరలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో కలిసి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నది ఈ కన్నడ కుట్టి. పొట్టి డ్రెస్సుల్లో అందాలు ఆరబోస్తేనేమి, నిండైన దుస్తులతో గుండెల్లో దూరితేనేమి.. టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నది. ఓ వైపు గ్లామర్ డోస్ పెంచేసి, రొమాన్స్‌తో మత్తెక్కించేస్తూనే మరోవైపు లంగావోణీలో అచ్చతెలుగు ఆడపిల్లను మరిపిస్తున్న ఈ బ్యూటీ చెప్పిన కబుర్లు%ొనటిగా ప్రేక్షకులను మెప్పించే పాత్రలే చేయాలనుకుంటా. కథ నచ్చితేనే ఒప్పుకొంటాను. కథకు సరిపోయేలా నటించడానికి వంద శాతం కృషి చేస్తాను. నా పాత్ర ప్రాధాన్యం, కథ మాత్రమే నాకు ముఖ్యం. మిగతా విషయాలేవీ పట్టించుకోను. ఒకసారి కథ ఓకే చేస్తే స్క్రిప్ట్‌కు అనుగుణంగా నన్ను నేను మలుచుకుంటా. చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే ఇష్టం. నాలుగో తరగతి నుంచే ప్రకటనల్లో నటించడం మొదలుపెట్టా. కాలేజీలో చదువుకుంటూనే మోడలింగ్ చేసేదాన్ని. 'మిస్ మంగుళూరు-2014' కిరీటాన్ని దక్కించుకున్నా. ఆ తర్వాత ఏడాదే 'మిస్ సౌత్ ఇండియా' మొదటి రన్నరప్‌గా నిలిచా. వెంటనే 'ముంగారు మలే-2' కన్నడ సినిమాలో అవకాశం వచ్చింది. 'మెహబూబా'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టా. ఒక సినిమా హిట్ కాగానే పొంగిపోను. అలాగే ఫ్లాప్ అయితే కుంగిపోను. నన్ను నేను నమ్ముతాను. ఇది ఒక ప్రయాణం. దీంట్లో అనేక ఎత్తుపల్లాలు ఉంటాయి. వాటిని దాటుకుంటూ ముందుకు సాగాలి. డీజే టిల్లు కంటే ముందు చేసిన సినిమాలు అనుకున్నంత ఆడకపోయినా నటిగా నాకొక గుర్తింపునిచ్చాయి. రాధికగా ప్రేక్షకులను మెప్పించేందుకు ఆ సినిమాల్లోని పాత్రలు పునాదిగా మారాయి. వయసుకు తగినట్లు ఫ్యాషన్ ఫాలో అవుతా. కాలేజీ రోజుల్లో బొట్టు, పెద్ద పెద్ద చెవి కమ్మలు, కుర్తీ, చుడీదార్లే నా ప్రధాన అలంకరణ. ఆ రోజుల్లో మోడ్రన్‌గా కన్నా సంప్రదాయబద్ధంగా కనిపించేందుకే ఎక్కువ ఇష్టపడేదాన్ని. ప్రస్తుతం చీరలే నా మొదటి చాయిస్. నాకు పాజిటివ్ నేచర్ ఎక్కువ. ఏది జరిగినా మన మంచికే అనుకుంటాను. డీజే టిల్లు తర్వాత నా కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. చాలా అవకాశాలు వచ్చాయి. అయినప్పటికీ ఆచితూచి కథలను ఎంచుకుంటున్నా. 'బెదురులంక', 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేటికవే భిన్నమైన నేపథ్యంతో రూపొందిన సినిమాలు శ్రీదేవి నాకు స్ఫూర్తి. ఆమె గ్లామరస్‌గానూ, నటనతోనూ ప్రేక్షకులను మెప్పించారు. కేవలం గ్లామర్‌తో రాణించాలనుకున్నా, నటనతో మాత్రమే మెప్పించాలనుకున్నా కష్టం. అందుకే నాకు నేను ఎలాంటి రూల్స్ పెట్టుకోలేదు. రెండింటినీ బ్యాలెన్స్ చేయాలనుకుంటున్నా. శ్రీదేవి గారిలా అన్నిరకాల పాత్రల్లో రాణించాలనుకుంటున్నా



# ప్రిన్సెస్?లా మెరిసిపోతున్న హీరోయిన్..

అదితి రావు హైదరీ.. ప్రస్తుతం హీరామండి సక్సెస్ ఎంజాయ్ చేస్తుంది. ఇటీవలే సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన ఈ వెబ్ సిరీస్ అదితి తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ప్రస్తుతం ఈ సిరీస్ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. హీరామండి సక్సెస్ లో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉంటుంది అదితి. ఈ క్రమంలోనే అటు తన ఇన్ స్టాలో క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. అందులో వైట్ డ్రెస్ లో అచ్చం డిస్నీ ప్రిన్సెస్ లా కనిపిస్తుంది. ఐవరీ షేడ్స్ ఉన్న దుస్తులకు సరిపోయే సార్టోరియల్ ప్లేయర్ జత చేసింది. మల్టిపుల్ సిల్వర్ చెవి పోగులు, మెడలో సొగసైన సిల్వర్ చోకర్ నెక్లెస్.. వేలికి డైమండ్ రింగ్ ధరించింది. సిల్వర్ ఆభరణాలు ధరించి స్టైలిష్ పారదర్శక హీల్స్ ధరించి అచ్చం యువరాణిలా కనిపిస్తుంది. ప్రస్తుతం అదితి షేర్ చేసిన ఫోటోలలో ఆమె నిజంగానే ప్రిన్సెస్ లుక్ కలిగి ఉంది. అదితి ప్రస్తుతం హీరో సిద్ధార్థ్ తో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే వీరిద్దరి నిశ్చితార్థ వేడుక జరిగింది. త్వరలోనే వీరిద్దరు పెళ్లి బంధంతో ఒక్కటి కానున్నాయి. అదితి ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది అదితి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1  indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 .  Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**